ప్రజాసేవే శాశ్వతం

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
పదవీకాలంలో ముగియడంతో పలువురు ఎంపీటీసీలను సన్మానించిన ప్రజాప్రతినిధులు

నందిగామ : ఎంపీపీ ప్రియాంకగౌడ్, ఎంపీటీసీలను సన్మానిస్తున్న ఎమ్మెల్యే శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి

షాద్‌నగర్‌టౌన్, జూలై 3: రాజకీయ నాయకులకు పదవులు శాశ్వతం కాదని, ప్రజలకు అందించిన సేవలే శాశ్వతంగా నిలుస్తాయని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఫరూఖ్‌నగర్ మండలం ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీల పదవీకాలం పూర్తికావడంతో నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. అనంతరం ఎంపీపీ ఖాజా ఇద్రీస్ అహ్మద్, జడ్పీటీసీ వెంకట్రాంరెడ్డితో పాటు ఎంపీటీసీలను సన్మానించి అభినందించారు.

ప్రజలకు సేవ చేయడం అదృష్టం

నందిగామ : ప్రజాప్రతినిధులుగా ఎంపికై ప్రజలకు సేవ చేయడం గొప్ప అదృష్టమని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. నందిగామ ఎంపీపీ ప్రియాంకగౌడ్, ఎంపీటీసీల పదవీకాలం ముగియడంతో బుధవారం నందిగామలో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ఎంపీపీ ప్రియాంకశివశంకర్‌గౌడ్, వైస్ ఎంపీపీ మంజులనాయక్, ఎంపీటీసీలు చంద్రపాల్‌రెడ్డి, కొమ్ముకృష్ణ, కుమారస్వామిగౌడ్, కట్న లత, మాధవి, కళమ్మ, రాజూనాయక్‌లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, మాజీ ఎంపీపీ శివశంకర్‌గౌడ్, ఎంపీడీవోలు బాల్‌రెడ్డి, సుమతి, మండలంలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశాం

షాబాద్ : అందరి సహకారంతో గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని షాబాద్ ఎంపీపీ కోట్ల ప్రశాంతిరెడ్డి అన్నారు. బుధవారం షాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా ఆయా శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించిన ఎజెండాలను చదివి వినిపించారు. అనంతరం ఎంపీపీగా బాధ్యతలు చేపట్టి ఐదేండ్లు పూర్తి కావడంతో అధికారులు, ప్రజాప్రతినిధులు ఎంపీపీ దంపతులు, ఎంపీటీసీలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ సహకారంతో అత్యధికంగా నిధులు తీసుకువచ్చి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. సమావేశంలో వైస్ ఎంపీపీ లక్ష్మీరాజేందర్‌గౌడ్, ఎంపీడీవో అపర్ణ, సహకార సంఘం చైర్మన్ చల్లా శేఖర్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ మధు, ఎంపీవో హన్మంత్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ కోట్ల మహేందర్‌రెడ్డి, మండల కో-ఆప్షన్ సభ్యుడు ఎండీ చాంద్‌పాషా, ఎంపీటీసీలు కుమ్మరి చెన్నయ్య, అశోక్, మల్లేశ్, కరుణాకర్, లత, వనిత, సరళ, పార్వతమ్మ, సునీత, ఏవో వెంకటేశం, ఎంఈవో శంకర్‌రాథోడ్, ఏఈలు నరేందర్, శ్రీదివ్య, శారద, వార్డెన్లు జ్యోతి, స్వప్న, వైద్యులు వరలక్ష్మి, శ్రీనివాస్, చంద్రశేఖర్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌రెడ్డి, ఏపీవో వీరాసింగ్, ఏపీఎం నర్సింహులు, జూనియర్ అసిస్టెంట్ మల్లేశ్ పాల్గొన్నారు.

ఎంపీపీ దంపతులకు సన్మానం

ఎంపీపీగా కోట్ల ప్రశాంతిరెడ్డి పదవీ ముగియడంతో బుధవారం షాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీ నాయకుడు గుర్రాల విష్ణువర్ధన్‌రెడ్డి, రుద్రారం గ్రామస్తులందరూ ఎంపీపీ దంపతులను ఘనంగా సన్మానించారు. వారి వెంట మాజీ జడ్పీటీసీ మహేందర్‌రెడ్డి, గ్రామస్తులు నర్సింహులు, రమేశ్, కృష్ణారెడ్డి, మహేందర్‌రెడ్డి, కృష్ణ, సతీశ్, మాణిక్యరెడ్డి, కుమార్ ఉన్నారు.

ఇబ్రహీంపట్నంలో...

ఇబ్రహీంపట్నంరూరల్ : ఎంపీటీసీల పదవీకాలం పూర్తయిన సందర్భంగా బుధవారం ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం మండల పరిషత్ అధ్యక్షుడు కృపేశ్‌తో పాటు వైస్ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి, ఎంపీటీసీలను మండల పరిషత్ అధికారులు, మాజీ సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైస్ఎంపీపీ మంచిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, ఎంపీటీసీలు ఏనుగు భరత్‌రెడ్డి, శ్రీశైలం, అంకిళ్ల ఆంజనేయులు, నాగటి నాగమణి, గంగిరెడ్డి జ్యోతి, అనసూయ, అరుణ, మాజీ సర్పంచ్‌లు రాంరెడ్డి, అరుణ, కవిత, గీత, పవిత్ర, హంసమ్మ, యాదగిరి, మల్లీశ్వరి, జ్యోతి, బల్వంత్‌రెడ్డి, జగన్, ఆండాలు, భాస్కర్‌గౌడ్, ఎంపీడీవో వెంకటమ్మ, ఎంపీవో లక్పతినాయక్, ఏపీవో తిరుపతాచారి, ఏపీఎం రవీందర్, ఏవో వరప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

చేవెళ్ల మండల కేంద్రంలో..

చేవెళ్లటౌన్ : ఎంపీటీసీల పదవీ కాలం ముగియడంతో బుధవారం చేవెళ్ల మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో చేవెళ్ల ఎంపీటీసీలు గుండాల రాములు, వసంతను చేవెళ్ల సొసైటీ చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, నాయకులతో కలిసి ఘనంగా సన్మానించారు. అదే విధంగా రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గీతారెడ్డి, చేవెళ్ల ఏడీఏ రమాదేవి, ఎంపీటీసీ రాములు, చేవెళ్ల సొసైటీ డైరెక్టర్లు మధుసూదన్‌రెడ్డి, పార్టీ దామోదర్‌రెడ్డి, మాజీ వార్డు మెంబర్ మల్గారి మల్లారెడ్డి ఉన్నారు.

మంచాలలో వీడ్కోలు సమావేశం

మంచాల : మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మండల పరిషత్ పాలకవర్గానికి ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఎంపీపీ నర్మద అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ నర్మద, జడ్పీటీసీ మర్రి నిత్యాను మంచాల ఎంపీడీవో బాలశంకర్ గతంలో బదిలీపై వెళ్లిన ఎంపీడీవో శ్రీనివాస్ వారిని ఘనంగా సన్మానించారు. అదే విధంగా వివిధ గ్రామాల ఎంపీటీసీలను కూడా అధికారులు, యువజన సంఘాల సభ్యులు, గ్రామస్తులు సన్మానించారు. కార్యక్రమంలో మండల వైస్ చైర్మన్ రాజేశ్వరి, సహకార సంఘం చైర్మన్ హనుమంత్‌రెడ్డి, ఎంపీడీవో బాలశంకర్, తహసీల్దార్ కేవీవీ ప్రసాద్‌రావు, మండల ప్రత్యేకాధికారి శాంతిశ్రీ, ఈవోపీఆర్డీ మధుసూదనాచారి, సీనియర్ అసిస్టెంట్ జంగయ్యగౌడ్ పాల్గొన్నారు.

అబ్దుల్లాపూర్‌మెట్ : మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బుర్ర రేఖామహేందర్‌గౌడ్ అధ్యక్షతన బుధవారం పాలకవర్గం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. అనంతరం ఎంపీపీ, ఎంపీటీసీలు అధికారులకు జ్ఞాపికలను అందించి సన్మానించారు. కార్యక్రమంలో వైస్ఎంపీపీ కొలన్ శ్రీధర్‌రెడ్డి, సీఈవో దేవేందర్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీవాణి, ఎంపీవో వినోద, ఎంపీటీసీలు కేశెట్టి వెంకటేశ్, సాయికుమార్‌గౌడ్, భాస్కర్‌గౌడ్, అనితా మహేందర్‌గౌడ్, బాలమ్మ, బాలలింగస్వామి, లావణ్యాయాదిగిరి, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ గౌస్‌పాషా, ఆయా శాఖల అధికారులు, పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

సమస్యలను అసెంబ్లీలో చర్చించాలి

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలిసి విన్నవించిన సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్

కడ్తాల్, జూలై 3: హైదరాబాద్‌లో మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను బుధవారం సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రణీల్‌చందర్, సంఘం నాయకులు కలిశారు. గ్రామ పంచాయతీలకు పెండింగ్‌లో ఉన్న బిల్లుల విషయమై రాష్ట్ర గవర్నర్ రాధాకృష్ణన్‌ను కలిసి మొరపెట్టుకున్నా, రాష్ట్ర ప్రభుత్వం నుంచి స్పందన కరువైందని విమర్శించారు. గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులకు 7 నెలల నుంచి జీతాలు రావడం లేదని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న సర్పంచ్‌ల బిల్లులు, పారిశుధ్య కార్మికుల జీతాలను వెంటనే విడుదల చేసే విధంగా, వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో గళాన్ని వినిపించాలని కేటీఆర్‌ను కోరినట్లు వారు తెలిపారు. పెండింగ్ బిల్లులు, జీపీలకు నిధులు వచ్చే వరకు తన మద్దతు ఉంటుందని కేటీఆర్ తెలిపారని నాయకులు పేర్కొన్నారు. కేటీఆర్‌ను కలిసిన వారిలో సంఘం నాయకులు బొజ్జ రామేశ్వర్‌రెడ్డి, యాదిరెడ్డి ఉన్నారు.

పది ఎకరాలలోపు రైతుభరోసా అందించాలి

రైతుల అభిప్రాయ సేకరణలో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, అధికారులు

కడ్తాల్, జూలై 3: సాగులో లేని భూములకు పంట పెట్టుబడి సాయం ఇవ్వవద్దని, పది ఎకరాల రైతులకు రైతుభరోసాను అందించాలని మెజార్టీ రైతులు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. బుధవారం తలకొండపల్లి మండలంలోని పడకల్ గేట్ వద్ద ఓ ఫంక్షన్ హాల్‌లో, ప్రాథమిక సహకార పరపతి సంఘం అధ్యక్షుడు గట్ల కేశవరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన రైతు భరోసా పథకంపై రైతుల నుంచి అభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. పది ఎకరాలు ఉన్న రైతులకు రైతుబంధు అందించాలని ముక్త కంఠంతో తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సేద్యం చేసే రైతులందరికీ రైతు భరోసా అందిస్తామన్నారు. త్వరలోనే రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రత్యేకాధికారి కేఎల్ఎన్ చారి, అడిషనల్ రిజిస్టర్ శారద, మండల వ్యవసాయ అధికారి రాజు, వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్లు రాజు, శ్రీను, యాదయ్య, యాదమ్మ, ఎంపీటీసీలు సుధాకర్‌రెడ్డి, అంబాజీ, రమేశ్, కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి మోహన్‌రెడ్డి, టీపీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, పార్టీ మండల అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, శతాబ్ది టౌన్‌షిప్ ఎండీ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు అంజయ్య, రవీందర్‌యాదవ్, నర్సిరెడ్డి, రఘురాములు, విష్ణుగౌడ్, భగవాన్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించాం

కడ్తాల్, జూలై 3: సర్వసభ్య సమావేశాలతో ప్రజా సమస్యలు పరిష్కారమవుతాయని ఎంపీపీ కమ్లీమోత్యానాయక్, జడ్పీటీసీ దశరథ్‌నాయక్, వైస్ ఎంపీపీ ఆనంద్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మండల పరిషత్ నిధులతో గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించామని తెలిపారు. ఈ సమావేశంలో తీర్మానాలను అమలు చేసే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. మండలంలో చేపట్టిన అభివృద్ధి సహకరించిన అధికారులు, నాయకులకు ఎంపీటీసీలు గోపాల్, లచ్చిరాంనాయక్, శ్రీనివాస్‌రెడ్డి, రాములుగౌడ్, మంజుల, ప్రియ, నిర్మల, ఉమావతి, మండల కోఆప్షన్ సభ్యుడు జహంగీర్‌బాబా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎంపీటీసీలను పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా, తహసీల్దార్ ముంతాజ్, ఎంపీడీవో సుజాత, సీఐ శివప్రసాద్, పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్‌గుప్తా, టీపీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, నాయకులు మోత్యానాయక్, రమేశ్‌నాయక్, చంద్రమౌళి, కాశీనాథ్‌రెడ్డి, కరుణాకర్‌గౌడ్, యాదయ్య, మహేశ్, రాందాస్‌నాయక్, ఎంపీవో తేజ్‌సింగ్, డీటీ వినోద్‌కుమార్, మండల వ్యవసాయ అధికారి శ్రీలత, వైద్యుడు కిరణ్‌కుమార్, ఏపీఎం రాజేశ్వరి, పంచాయతీరాజ్ శాఖ డీఈఈ శ్రీనివాస్, ఏఈలు నరేందర్, పరమేశ్, శ్రావ్య, నిఖిల, సురేశ్, రవితేజ, మండల వైద్యాధికారి భానునాయక్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు సరళ, శబరి, జూనియర్ అసిస్టెంట్లు వినయ్‌కుమార్‌రెడ్డి, ప్రతిమాదేవి, సిబ్బంది సమీర్, మల్లయ్య, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి

చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

రెడ్డిపల్లిలో అంతర్గత మురుగు కాలువను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

మొయినాబాద్, జూలై 3 : గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామాల్లో చేపట్టిన సీసీ రోడ్లు, అంతర్గత మురుగు కాలువలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అంతర్గత రోడ్లు, అంతర్గత మురుగు కాలువల నిర్మాణం పూర్తి అయితే పారిశుధ్య సమస్య తలెత్తదన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గునుగుర్తి నక్షత్రం, జడ్పీటీసీ కాలె శ్రీకాంత్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు మోర శ్రీనివాస్, ఎంపీడీవో సంధ్య, పీఆర్ ఏఈలు రమ్య, ఎంపీటీసీ మల్లేశ్, పంచాయతీ కార్యదర్శి రంజిత్‌నాయక్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు జయవంత్, షాబాద్ దర్శన్, రాంరెడ్డి, ప్రవీణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు భూమి పూజ

మండల పరిధిలోని శ్రీరాంనగర్ గ్రామంలో ఎంపీటీసీ పట్నం రాంరెడ్డి, కేతిరెడ్డిపల్లిలో ఎంపీటీసీ రెడ్డమోని అర్చన అంతర్గత మురుగు కాలువలకు భూమిపూజ చేశారు. శ్రీరాంనగర్‌లో మండల పరిషత్ జనరల్ నిధులు రూ.3 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు ఎంపీటీసీ రాంరెడ్డి, మాజీ సర్పంచ్ మాణెయ్య, మాజీ ఎంపీటీసీ మాధవరెడ్డితో కలిసి పనులు శంకుస్థాపన చేశారు. అదే విదంగా మండల పరిధిలోని కేతిరెడ్డిపల్లి గ్రామంలో ఎంపీటీసీ అర్చనయాదయ్య రూ.7 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థానం, రూ.3లక్షలతో అంతర్గతమురుగు కాలువల నిర్మాణానికి శంకుస్థాపన, రూ.4 లక్షలతో చేపట్టిన అంతర్గత మురుగు కాలువ ప్రారంభించారు. అదే విధంగా రూ.5 లక్షలతో అంతర్గత మురుగు కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మరో రూ.5 లక్షలతో అంగన్‌వాడీ, డ్వాక్రా భవనానికి మరమ్మతులు చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు యాదయ్య ఉన్నారు.

పంచాయతీ రాజ్ వ్యవస్థల బలోపేతానికి కృషి

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కొత్తూరు, జూలై 3: పంచాయతీ రాజ్ వ్యవస్థల బలోపేతానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కొత్తూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మధుసూదన్‌గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఎంపీపీ, ఎంపీటీసీల పదవీ వీడ్కోలు సమావేశానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై మాట్లాడారు. పంచాయతీరాజ్ వ్యవస్థకు అధిక నిధులు కేటాయించి వాటిని పటిష్ట పరుస్తామని చెప్పారు. ఎంపీపీగా మధుసూదన్‌రెడ్డి ఐదేండ్ల కాలంలో మండల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అభినందించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ శ్రీలత, ఎంపీడీవో అరుంధతి, వైస్ ఎంపీపీ శోభాలింగంనాయక్, మాజీ జడ్పీటీసీ శ్యామ్‌సుందర్‌రెడ్డి, ఎంపీటీసీలు రవీందర్‌రెడ్డి, రాజేందర్‌గౌడ్, డాకీ, ప్రసన్న, కృష్ణయ్య, కోఆప్షన్ మెంబర్ విజయపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు అంబటి ప్రభాకర్, సుదర్శన్‌గౌడ్ పాల్గొన్నారు.

పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

మండల పరిధిలోని మల్లాపూర్ తండాలో నూతన పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ శ్రీలత, ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ శివశంకర్‌గౌడ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు హరినాథ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రవినాయక్, మాజీ ఉపసర్పంచ్ దయానంగ్‌గుప్తా, వీరమోని దేవేందర్, ఇందూరు శ్రీనివాస్, కర్రోళ సురేందర్, గోవింద్‌నాయక్ పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికాభివృద్ధిని సాధించాలి

డీఆర్డీవో శ్రీలత

ఇబ్రహీంపట్నంరూరల్, జూలై 3 : మహిళలు స్వశక్తితో ఆర్థికాభివృద్ధిని సాధించాలని డీఆర్డీవో పీడీ శ్రీలత అన్నారు. ఉపాధిహామీ పథకం కింద టైలరింగ్‌తో పాటు పలు రకాల శిక్షణ కార్యక్రమాలు పూర్తిచేసుకున్న మహిళలకు బుధవారం ఇబ్రహీంపట్నంలో ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్వరలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో 100రోజులు ఉపాధిహామీ పనిపూర్తి చేసుకున్న కుటుంబాల మహిళలకు మగ్గంవర్క్, బ్యూటీషియన్, టైలరింగ్, జూట్‌బ్యాగ్ తయారీపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ డీఆర్డీవో సుభాషిని, ఏపీడీ సక్రియానాయక్, ఏపీవో తిరుపతాచారి, తదితరులున్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్డీవో పీడీ శ్రీలత

అభివృద్ధి పథంలో కొత్తూరు

నిధుల సాధనలో కృషి చేసిన జడ్పీటీసీ శ్రీలత
ఐదేండ్లలో మండలానికి రూ.1.46 కోట్లు కేటాయింపు

కొడిచెర్ల తండాలో మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌తో కలిసి సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న జడ్పీటీసీ శ్రీలత సత్యనారాయణ (ఫైల్)

కొత్తూరు, జూలై 2: ఐదేండ్ల కాలంలో కొత్తూరు మండల అభివృద్ధికి పెద్దమొత్తంలో నిధులు తీసుకురావడంలో జడ్పీటీసీ శ్రీలతసత్యనారాయణ చేసిన కృషి ఫలించింది. జడ్పీ నిధుల నుంచి రూ. 1.46 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టారు. మండలంలోని తీగాపూర్, మల్లాపూర్, మల్లాపూర్ తండా, గూడూరు, మక్తగూడ, ఇన్ముల్‌నర్వ, పెంజర్ల, కొడిచెర్ల, ఎస్‌బీపల్లి, సిదాపూర్, కొడిచెర్ల తండా, ఖాజూగూడ తండా, వైఎం తండా, తదితర అన్ని గ్రామల్లో సీసీ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు నిర్మించారు. అలాగే సిద్దాపూర్, మల్లాపూర్ తండాల్లో మహిళా సమాఖ్య భవనాలు, కొడిచెర్ల తండాల్లో డ్వాక్రా భవనం, ఎస్‌బీపల్లిలో అంగన్‌వాడీ బిల్డింగ్, ఇన్ముల్‌నర్వ జడ్పీహెచ్ఎస్‌లో కిచెన్ షెడ్, కొత్తూరు, గూడూరు, పెంజర్ల జెడ్పీహెచ్ఎస్‌లో సైన్స్ ల్యాబ్ ఎక్విప్‌మెంట్స్, సిద్దాపూర్ జడ్పీహెచ్‌లో ప్రహరీ నిర్మాణం తదితర అభివృద్ధి పనులను చేపట్టారు. విద్య, వైద్య స్టాండింగ్ కమిటీ మెంబర్‌గా రూ. 50 కోట్లతో ఎస్‌బీపల్లి, గూడూర్‌లలో పల్లె దవాఖానల భవనాల నిర్మాణానికి ఆమె కృషి చేశారు.

మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ సహకారంతో..

మాజీ ఎమ్మెల్యే అంజయ్యాయాదవ్ సహకారంతో మండలాభివృద్ధికి కృషి చేశానని, జడ్పీటీసీగా, విద్య, వైద్య స్టాండింగ్ కమిటీ మెంబర్‌గా మండలానికి పెద్ద మొత్తంలో నిధులు తెచ్చి అభివృద్ధి చేసినట్లు జడ్పీటీసీ శ్రీలత సత్యనారాయణ తెలిపారు.

సమస్యలు పరిష్కరించండి

షాద్‌నగర్‌టౌన్, జూలై 3: విద్యాశాఖలో భాగమైన సమగ్ర శిక్షా అభియాన్ ప్రాజెక్టులో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు, మాడల్ స్కూల్ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ సమగ్ర శిక్షా కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం నాయకులు స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్రశిక్షా, కేజీబీవీ, యూఆర్ఎస్‌లను విద్యాశాఖలో విలీనం చేసి కాంట్రాక్ట్ ఉద్యోగాలను క్రమబద్ధీకరణ చేయాలన్నారు. టైమ్ స్కేల్ అమలు చేయాలని, కేజీబీవీ ఉద్యోగులతో సమానంగా సమగ్ర శిక్షాలో పని చేస్తున్న మహిళా కాంట్రాక్ట్ ఉద్యోగులకు వేతనంతో కూడన 180రోజుల ప్రసూతి సెలవులు ఇవ్వాలన్నారు. విద్యాశాఖలో చేపట్టే ప్రభుత్వ ఉద్యోగ నియామకాలలో వేయిటేజ్ కల్పించాలని, కాంట్రాక్ట్ ఉద్యోగులు మరణించినా, గాయపడినా ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. పార్ట్‌టైమ్ ఇన్‌స్ట్రక్టర్(ఆర్ట్, క్రాఫ్ట్, పీఈటీ)లకు 12నెలలు వేతనాలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు రాధాకృష్ణ, పాండు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాలుడిపై దాడి చేసిన వ్యక్తి రిమాండ్

షాబాద్, జూలై 3: తమ ఇంటి వద్ద చెట్టుకు జామ కాయ తెంపుకున్నాడని దళిత వర్గానికి చెందిన ఓ మైనర్ బాలుడిపై దాడిచేసిన వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. షాబాద్ సీఐ కాంతారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం...మండలంలోని కేసారం గ్రామానికి చెందిన ఓ మైనర్ బాలుడు గత నెల 22వ తేదీన తన స్నేహితులతో కలిసి ఆడుకుంటూ వెళ్లి అదే గ్రామానికి చెందిన మధుసూదన్‌రెడ్డి ఇంట్లో చెట్టుకు ఒక జామ కాయ తెంపుకున్నాడు. ఇది గమనించిన మధుసూదన్‌రెడ్డి బాలుడిని పట్టుకుని తాడుతో కాళ్లు, చేతులు కట్టేసి కొట్టాడు. బాలుడి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితుడిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేశారు. కేసు విచారణ చేపట్టి బుధవారం మధుసూదన్‌రెడ్డిని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

చేవెళ్ల రూరల్, జూలై 3 : గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన మోకిల పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ వీర బాబు తెలిపిన వివరాల ప్రకారం.. శంకర్‌పల్లి మండల పరిధిలోని మియాఖాన్ గడ్డ శివారులో 27 సంవత్సరాలు గల గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

మున్సిపల్ కమిషనర్‌గా అమరేందర్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ

తుర్కయాంజాల్, జూలై 3 : తుర్కయాంజాల్ మున్సిపాలిటీ కమిషనర్‌గా కె.అమరేందర్‌రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలో పేరుకుపోయిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యంగా పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. కమిషనర్‌ను కౌన్సిలర్లు, పలువురు ప్రజాప్రతినిధులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలి

ఆమనగల్లు, జూలై 3: మొక్కల పెంపకాన్ని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించాలని ఆమనగల్లు ఎంపీడీవో కుసుమ మాధురి తెలిపారు. నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలని ఆమె సూచించారు. ఆమనగల్లు మండలం పోలెపల్లి, మేడిగడ్డ తండాలలో బుధవారం ఆమె పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ప్రభుత్వం చేపడుతున్న వనమహోత్సవ కార్యక్రమం అమలుకు ఈజీఎస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీవో పలు సూచనలుచేశారు. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన నర్సరీలను